## బాలికలు క్రీడల్లో రాణించాలి: సంతోష్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, నవంబర్ 13 (న్యూస్‌టుడే): క్రీడారంగంలో బాలురతో సమానంగా బాలికలు రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శనిగరం సంతోష్‌రెడ్డి అన్నారు......

**విజేతలకు బహుమతి ప్రదానం:**

ఆర్మూర్ మండలం పెర్కిట్‌లో ఆదివారం ప్రారంభమైన అంతర్ పాఠశాలల ఆర్మూర్ లెవల్ జోన్ క్రీడోత్సవాల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్ శనిగరం సంతోష్‌రెడ్డి బహుమ తులు అందజేశారు. ....... కబడ్డీ జూనియర్ బాలుర విభాగంలో..... విజయ్ హైస్కూల్, ఆర్మూర్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి లభించింది........... బాలికల జూనియర్ వాలీబాల్ పోటీలో ద్వితీయ బహుమతి, బాలికల సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీలో మరియు మార్చ్‌పాస్ట్‌లో ప్రథమ బహుమతి లభించింది.

**తేదీ : 14-11-2001**

**7/01**

## విద్యావిధానంలో సమూలమార్పులు:

ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు:

ఆర్మూర్, డిసెంబర్ 9 (న్యూస్‌టుడే): విద్యా విధానంలో సమూల మార్పులు తేనున్నామని రాష్ట్రప్రాథమిక విద్యాశాఖమంత్రి మండవ వెంకటేశ్వరావు వెల్లడించారు. ఆర్మూర్‌లో మూడు రోజులపాలు నిర్వహించే జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆదివారం మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.............

**అలరించిన నృత్యప్రదర్శన:**

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించ డానికి విచ్చేసిన మంత్రి మండవకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విజయ్ హైస్కూల్ విద్యార్థులు చక్కని సాంస్కృతిక ప్రదర్శనలి చ్చారు. మత సామరస్యంపై ఇచ్చిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

**తేదీ 10-12-2001**

**8/01**

## ఆకట్టుకున్న జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శన:

ఆర్మూర్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి ఆర్మూర్ బాలుర హైస్కూల్‌కు వివిధ పాఠశాలల విద్యార్థులు రావడంతో ఆ ప్రాంతమంతా కళకళ లాడుతుంది. విద్యార్థులు తమ నైపుణ్యం ప్రదర్శించడంలో భాగంగా విజ్ఞానంగా ఎంతో అభివృద్ధి చెందనున్నాదనడానికి వివిధ రకాల ఐటమ్స్ ఉదాహరణ.

ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శ్వేత, ప్రియాంక, ఫరిణ్‌ఖాన్ గ్రామాలలో బయోగ్యాస్ ఏర్పాటు వల్ల బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ఎలా అవుతుందో ప్రదర్శించారు........... రాఘవ్, స్మిత రైలు ప్రయాణం చేస్తుండగా రెడ్ సిగ్నల్ రావడం చూపించారు.......... స్నేహిత్, విశృత్ 28 రూపాయల ఖర్చుతో గాలి, సూర్యకిరణాలు, నీలి అలల విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రం రూపొందించగా అందరినీ ఆకట్టుకుంది. నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సిద్ధార్థరెడ్డి ప్రదర్శించిన నీరు పరిశుభ్రమైనదో, అపరిశుభ్ర మైనదో తెలిపే (15 రూపాయల ఖర్చుతో) యంత్రాన్ని కనుగొన్నారు............నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చెడిపోయిన ట్యూబ్‌ను ఎలా తిరిగి ఉపయోగించవచ్చో ప్రదర్శించారు.

**వార్త**

**తేదీ: 11-12-2001.**

**9/01**

## సృజనకు స్ఫూర్తి.... మేధకు దీప్తి :

ఆర్మూర్, డిసెంబర్ 10 (న్యూస్‌టుడే): విద్యార్థులలోని సృజనాత్మకత శక్తిని వెలికితీయ డానికి, తద్వార సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉప కరిస్తాయనడానికి ఆర్మూర్‌లో ప్రస్తుత సందడిని నిదర్శనంగా చెప్పవచ్చు. జిల్లాలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు రూపొందించిన వివిధ అంశాలు (ఎగ్జిబిట్స్) ప్రతీదీ ఒకటికి మించి మరొకటి ఉన్నాయి. మనిషి మనుగడకు జీవనాధారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ విద్యార్థులు స్పృశించారు........... ఎక్కువ అంశాలను రూపొందించిన వారిలో ఆర్మూర్ విజయ్ హైస్కూ ల్ విద్యా ర్థులు ప్రథమ స్థానంలో ఉన్నారు......... విజయ్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు 'మల్టీ పర్పస్‌క్రేన్' ఎలక్ట్రికల్ మాగ్నెటిక్ హుక్' ఎగ్జిబిట్ చక్కగా రూపొందించి ప్రదర్శిస్తున్నారు. ఇదే పాఠశాల విద్యార్థులు ఆటోమేటిక్ రైల్వే గేటును రూపొందించారు. రైలు వస్తుంటే ప్రమా దాలు జరగకుండా ఆటోమేటిక్ సిగ్నల్ వచ్చేలా ఈ ఎగ్జిబిట్‌ను రూపొందించారు.

**తేదీ: 11-12-2001**

**10/01**



షోగ్గాడే చిన్ని నాయనా !



మేడం -
తన సీట్లో కూర్చుంటే...
నాకెంతో నిశ్చింత !
అద్దాల తలుపుతోసుకుని వస్తూంటే -
నాకెంతో టెన్షన్...
ఏ తప్పు దొర్లిందోనని !
మొహంలో చిరాకు చూస్తూంటే -
భయం...
ఉన్నది మరిచిపోతానేమోనని !
కరెక్షన్ తర్వాత -
ఆమె చిరునవ్వు చూస్తే....
నాకెంతో 'రిలీఫ్' !
నా వర్క్‌ని-
పరోక్షంగా అభినందిస్తూంటే...
ఆమె అంటే నాకు 'ఎడోరేషన్' !
'ఒక్క' తప్పులేకుండా-
ఈ పుస్తకం బయటకి వస్తే....
అదేనాకు గొప్ప 'ఎచీవ్‌మెంట్' !

-కృష్ణ, (కంప్యూటర్ సెక్షన్)